Viswabharathi wisewoods

**Subject: TELUGU** **CLASS : VII**

## 1. శ్రీలు పొంగిన జీవగడ్డ (పద్యభాగం)

### అర్థాలు

1. చేవ = శక్తి
2. విపినం = అడవి
3. భూతలం = భూభాగం
4. మధువు = తేనె
5. వేడి = కాక

### పర్యాయపదాలు

1. అడవి = విపినం, అరణ్యం
2. భూమి = ధరణి, గడ్డ
3. కలకాలం = ఎల్లకాలం, ఎల్లప్పుడు
4. విశాలం = విస్తారము, విరివి

### వ్యతిరేకపదాలు

1. ధీరము × భీరము
2. తీయని × చేదు
3. ఆది × అనాది
4. చిక్కని × పల్చని
5. గౌరవం × అగౌరవం

### ప్రకృతి - వికృతి

1. హృదయం - ఎద
2. భాగ్యం - బాగ్గెం
3. గౌరవం - గారవం
4. భక్తి - బత్తి
5. ఖండం - కండ

**వ్యాసరూప ప్రశ్న**

1. భారతదేశం గొప్పదనాన్ని గురించి మీ సొంత మాటల్లో రాయండి?

జ. మనదేశం సంపదలు గల దేశం పాడిపంటలు గల దేశం వేదాలు, వేదాంగాలు ఇక్కడే వెలిశాయి. రామాయణం ఇక్కడే పుట్టింది. భారత, భాగవతాలను రాసిన వ్యాసుడు పుట్టిన పుణ్యభూమి.

పెద్ద అరణ్యాలు కలిగిన దేశం. ఉపనిషత్తులు ఇక్కడే పుట్టాయి. పరాక్రమవంతులైన రాజులు పరిపాలించిన దేశం నవరసాలతో నిండిన మాటలతో కవిత్వాన్ని చెప్పిన కవులు ఇక్కడే పుట్టారు.

కౌరవులకు, పాండవులకు యుద్ధం జరిగిన వీరభూమి ఈ దేశంలో ఉంది. కాకతీయుల యుద్ధ నైపుణ్యాన్ని గురించి కీర్తించాలి. విజయనగర రాజుల చరిత్రలను గురించి చక్కగా పాడుకోవాలి.

**సందర్భసహిత వాక్యాలు**

1. వేదశాఖలు వెలిసె నిచ్చట

<u>పరిచయం</u> : ఈ వాక్యం రాయప్రోలు సుబ్బారావుగారు రచించిన శ్రీలు పొంగిన జీవగడ్డ అను పాఠములోనిది

<u>సందర్భం</u> : మన దేశ గొప్పదనాన్ని గురించి కవి తెలిపిన సందర్భములోనిది.

<u>వివరణ</u> : మన దేశం యొక్క గొప్పదనాన్ని తెలిపే వేదాలు, వేదాంగాలు ఇక్కడే వెలిశాయి అని భావం

2. క్షాత్ర యుగముల శౌర్యచండిమ

<u>పరిచయం</u> : ఈ వాక్యం రాయప్రోలు సుబ్బారావుగారు రచించిన శ్రీలు పొంగిన జీవగడ్డ అను పాఠములోనిది.

<u>సందర్భం</u> : మన దేశాన్ని పరిపాలించిన రాజుల గురించి కవి తెలిపిన సందర్భములోనిది.

<u>వివరణ</u> : పూర్వ కాలంలో మన దేశాన్ని గొప్ప గొప్ప రాజులు తమ పరాక్రమంతో పరిపాలించారని భావం

## 2. అతిథి మర్యాద(గద్యభాగం)

**అర్థాలు**

| | | |
|---|---|---|
| 1. ఆప్తులు | = | హితులు |
| 2. ఆతిధ్యం | = | అతిథిసత్కారం |
| 3. ఆతురత | = | తొందర |
| 4. తిలకించారు | = | చూచారు |
| 5. సత్కారం | = | సన్మానం |
| 6. సంగ్రామం | = | యుద్ధం |

**పర్యాయపదాలు**

| | | |
|---|---|---|
| 1. బంగారం | = | పసిడి, సువర్ణం |
| 2. ధనం | = | డబ్బు, సంపద |
| 3. సంగ్రామం | = | యుద్ధం, పోరు |
| 4. విద్వాంసుడు | = | పండితుడు, బుధుడు |
| 5. వస్త్రం | = | చంగల్వ, చేలము |

**వ్యతిరేకపదాలు**

| | | |
|---|---|---|
| 1. అసంతృప్తి | × | సంతృప్తి |
| 2. విరామం | × | నిర్విరామం |
| 3. అధర్మం | × | ధర్మం |
| 4. అనాదరణ | × | ఆదరణ |
| 5. పుణ్యం | × | పాపం |
| 6. నింగి | × | నేల |

| **ప్రకృతి** | | **వికృతి** |
|---|---|---|
| 1. పక్షి | - | పక్కి |
| 2. కృష్ణుడు | - | కన్నడు |
| 3. శయ్య | - | సెజ్జ |
| 4. ఆహారం | - | ఓగిరము |
| 5. శాల | - | సాల |
| 6. మణి | - | మిన్న |

**లఘు ప్రశ్నలు**

1. అతిథులు అంటే ఎవరు? అతిథి మర్యాథ అంటే ఏమిటి?

జ. తిథి, వార, నక్షత్రాలను చూడకుండా ఇంటికి వచ్చేవారిని అతిథులు అంటారు. మర్యాద అంటే గౌరవం. అతిథులకు చేసే మర్యాథలనే అతిథిమర్యాథలు అంటారు.

2. దయగల గుండె కలవారే ఆశకు దూరమౌతారు దీని మీద మీ అభిప్రాయం ఏమిటి? వివరించండి?

జ. దయగల గుండే కలవారు అంటే ఇతర ప్రాణలయందు ప్రేమ కలవారు అని అర్థం. ఆశకు దూరమవడం అంటే కోరికలు లేకపోవడం అని అర్థము. ఇతరుల మీద ప్రేమ కలవారు వారికి కష్టం కలిగిన, కోరికలు తీరకపోయిన బాధపడరు ఇది వారికున్న మంచి గుణం. ఇలాంటి వారే మంచి వారని నా అభిప్రాయం

3. సక్తుప్రస్థుడు సర్వభూతకోటిని దయతో చూసేవాడు కదా! అంటే ఏమిటో వివరించండి?

జ. సర్వభూత కోటి అనగా సకలప్రాణులు అని అర్థము. సక్తప్రస్థుడు దానగుణం కలవాడు. ఆకలితో ఉన్న ఏ ప్రాణికి హాని చేయకుండా ఆహారమును పెట్టి తృప్తిపరుస్తాడు. కాబట్టి ఈ విషయాల ద్వారా సక్తుప్రస్థుడు సకల ప్రాణులను దయతో చూసేవాడని అర్థమైంది.

4.ముంగిస దేహం పూర్తిగా బంగారంగా మారాలంటే ఏం జరగాలి?

జ. సక్తుప్రస్థుడు అతిథి పాదాలు కడిగిన చోట ముంగిస తిరిగెను అందువల్ల దానికి దేహంలో ఒక భాగం బంగారంగా మారింది రెండవ భాగం మామూలగానే ఉంది.

సక్తుప్రస్థుని దానం వంటి దానం జరిగిన ప్రదేశంలో తిరిగితేనే దాని దేహం పూర్తిగా బంగారంగా మారుతుంది.

5. ఈ కథకు ఇంకే పేరు పెట్టవచ్చు? ఎందుకు? కారణాలు రాయండి?

జ. ఈ కథకు సక్తుప్రస్థుని ఔదార్యం అని పేరు పెట్టవచ్చు ఎందుచేతననగా ఆకలికోసం మనిషి ఎన్ని పాపాలైనా చేస్తాడు. కానీ సక్తుప్రస్థుని కుటుంబం ఎంత ఆకలి బాధతో ఉన్నా ఆకలితో ఉన్న ముసలివానికి ఆహారం పెట్టి సంతృప్తి పరిచెను.

**వ్యాసరూప ప్రశ్నలు**

1. ధర్మరాజు, సక్తుప్రస్థుడు ఇద్దరు దానాలు చేశారు కదా ఎవరి దానం గొప్పది ఎందుకు?

జ. సక్తుప్రస్థుడు దానం గొప్పది ఎందుకంటే

సక్తుప్రస్థుడు ఏ పూట దొరికిన గింజలతో ఆహారము వండుకుని తిని జీవిస్తున్నాడు.

ఏ ప్రాణికి హానిచేయకుండా జీవనం సాగిస్తున్నాడు.

పంటపొలాల్లో రాలిపడిన గింజలను ఏరుకుని దంచి వండుకుని ఆ కుటుంబం తింటారు.

సక్తుప్రస్థునికి ఆహారం లేకున్నా ఆకలితో వచ్చిన వారి ఆకలి తీరుస్తాడు.

ధర్మరాజు తనకు లేకుండా పూర్తిగా దానం చేయలేదు.

ధర్మరాజు ఉన్నదానిలోనే కొంత సంపద దానం చేశాడు.

అందువల్ల ధర్మరాజు కంటే సక్తుప్రస్థుడు దానం గొప్పది.

2. అతిథి మర్యాద కథ ఆధారంగా మానవులందరూ అలవరుచుకోవలసిన మంచి గుణాలు ఏమిటి?

జ. 1. మానవులు అలవరుచుకోవలసిన మంచి గుణాలు

2. తమ జీవనం పోషించుకోవడం కోసం పాపం చేయకూడదు.

3. అతిథులను ప్రేమగా ఆదరించాలి.

4. అతిథి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలి.

5. అతిథికి ప్రేమగా భోజనం పెట్టాలి.

6. అతిథి ఆకలి బాధను తీర్చాలి.

7. ఏ ప్రాణికీ హాని చేయకూడదు.

8. పేద ప్రజలకు దానం చేసేగుణం ఉండాలి.

9. అన్నం కోసం దారుణాలు చేయకూడదు.

10. సకల ప్రాణికోటిని ప్రేమగా చూడాలి.